ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5 కర్ణాటక వార్తలు

బుధవారం 26 మార్చి 2025





హావనూరు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న లలితానాయక్ తదితరులు

సాగరం..!





- మండుతున్న ఎండలతో వేడెక్కుతున్న సముద్రం
- లోతైన ప్రాంతాలకు చేరుతున్న చేపలు
- మత్స్యకారులకు తీవ్ర నష్టం
- ఒడ్డునే నిలిచిన వందలాది బోట్లు
- మంగళూరు తీరంలో తగ్గిన సందడి

బెంగళూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. భూతలంతో పాటు సముద్రం కూడా వేడెక్కిపోతోంది. దీంతో చేపలు లోతట్టు ప్రాంతాలకు చేరుకుంటాయి. మత్స్యకారులకు చేపలు దొరకడం కష్టంగా మారింది. తీరప్రాంత జిల్లాల పరిధిలో భారీగా ఎండలు పెరగడంతో జనజీవనం తోపాటు మత్స్యకారులు నష్టం చవిచూడాల్సి వస్తోంది. రాష్ట్రంలో తీర ప్రాంత జిల్లాలైన దక్షిణకన్నడ, ఉడుపి, ఉత్తరకన్నడ జిల్లాల పరిధిలో వేలాదిమంది చేపలవేటను వృత్తిగా కొనసాగిస్తున్నారు. ఇటీవల కొన్ని రోజులుగా ఎండలు పెరిగిపోవడం, సముద్రంలోనూ తీవ్ర ప్రభావం చూపుతోంది. వేడికి తట్టుకోలేని చేపలు సముద్రపు లోతట్టు ప్రాంతాలకు వెళ్లిపోతున్నాయి. దీంతో మత్స్యకారులు పడిగాపులు పడాల్సి వస్తోంది. ఫిబ్రవరి నెలాఖరు నుంచి తీరప్రాంతంలో వేడిగాలులు పెరిగాయి. ప్రజలు మధ్యాహ్నం వేళ ఇళ్లనుంచి బయటకు వచ్చే పరిస్థితి లేకుండా పోతోంది. ఇలా రెండువారాలకు పైగా చేపల మార్కెట్‌లు వెలవెలబోతున్నాయి. తద్వారా వేలకోట్ల రూపాయల లావాదేవీలు స్తంభించాయి.



మంగళూరు ఓడరేవులో లంగరు వేసిన బోట్లు

ఎండకు చేపలు విలవిల

సముద్రంలో చేపలు సాధారణంగా లోతుకు వెళ్లవు. పైభాగంలోనే సంచరిస్తుంటాయి. ఆహారం కోసం మాత్రమే సముద్రపులోపలికి వెళ్లినా కాస్త సమయానికే పైభాగానికి చేరుతాయని మత్స్యకారులు అంటున్నారు. సముద్రపు పైభాగంలో వేడిని తట్టుకోలేక అట్టడుగుకు, బండ ప్రాంతాలకు వెళ్లిపోతున్నాయి. చేపలు పైభాగంలో తిరుగుతుంటే మాత్రమే బోట్లద్వారా వేటకు వెళ్లే మత్స్యకారులకు సులభంగా లభిస్తాయి. బండలు, డీప్ సీ ప్రాంతానికి మత్స్యకారులు వెళ్లే పరిస్థితి ఉండదు. ఎన్నిసార్లు వలలు వేసినా చేపలు లభించకపోవడంతో నిరుత్సాహం నెలకొంది. సాధారణంగా ఫిబ్రవరి నుంచి మే నెల వరకు వేటకు అనుకూలంగా ఉంటుంది. ఆ తర్వాత జూన్ నుంచి వర్షాకాలం, తుఫాన్లు కొనసాగుతాయి. చేపలవేటకు తగిన సీజన్‌లోనే నష్టం వాటిల్లుతుండడంతో మత్స్యకారులు చేపలవేటకు వెళ్లడం లేదు. దాదాపు వెయ్యిబోట్లు మంగళూరు ఓడరేవులోనే లంగరు వేశారు.

15 రోజులు సముద్రంలోనే..

సముద్రంలో చేపలవేటకు వెళ్లే మత్స్యకారులు 10-15రోజులదాకా సముద్రంలోనే ఉంటారు. ఒకేసారి వేట ముగించుకుని వెనుదిరుగుతారు. ఇలా 15రోజులపాటు సముద్రంలో ఉండడం ద్వారా ఒక్కో బోటుకు రూ.6లక్షలదాకా ఖర్చు వస్తుంది. కానీ ఫిబ్రవరిలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు ఒక్కో బోటుకు రూ.2లక్షల చేపలు మాత్రమే లభించినట్లు తెలుస్తోంది. దీంతో వేటకు వెళ్లిన ప్రతిబోటుకు రూ.4లక్షలదాకా నష్టం వాటిల్లినట్లు మత్స్యకారులు వాపోతున్నారు. ఉత్తరకన్నడ జిల్లాలోనూ వందలాది బోట్లు ఒడ్డునే లంగరు వేశారు. దక్షిణకన్నడ ఓడరేవు నుంచి సముద్రంలోకి 1500 బోట్లు వేటకు వెళ్తాయి. అయితే ప్రస్తుతం వంద బోట్లు మాత్రమే వెళ్లాయి.

మూడు జిల్లాల్లో తీరం..

మూడు జిల్లాల పరిధిలో సముద్రతీరం ఉంది. దక్షిణకన్నడ జిల్లాలో మంగళూరు ఓడరేవు అతిపెద్దది. ఉడుపి జిల్లాలో మల్పె, గంగొళ్ళిలు, ఉత్తరకన్నడ జిల్లాలో మావిన కురువె, భట్కళ్, కసరకూడ, హొన్నావర, తడాడి, బెళకెరె, అమదళ్లి, కారవార బైతకోళ్‌లు ముఖ్యమైన ఓడరేవులు. 320 కిలోమీటర్ల సముద్ర తీరం ఉండగా రాష్ట్రంలో 9.74 లక్షలమంది మత్స్యకారులు ఉన్నారు. 3.28 లక్షలమంది సముద్రంలో చేపలవేట చేపడతారు. 729 మత్స్యకారుల కో-ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. 4,646 మెకనైజ్డ్ బోట్‌లు, 10,961 మోటారు బోట్‌లు, 8,657 సంప్రదాయ నాటుబోట్లు ఉన్నాయి.



కమర్షియల్ పోర్ట్ వద్దు...

ఉత్తరకన్నడ జిల్లా అంకోలా తాలూకా కేణిలో కొత్తగా వాణిజ్యపరమైన ఓడరేవు నిర్మాణాన్ని స్థానిక మత్స్యకారులు అడ్డుకున్నారు. ఇప్పటికే కారవారలో నౌకాయానకేంద్రంతో ఆ ప్రాంతంలో చేపలవేట సాధ్యం కావడం లేదని, కమర్షియల్ పోర్ట్ ఏర్పాటు మత్స్యకారుల పాలిట శాపం కానుందని మండిపడ్డారు.

బడుగుల బాంధవుడు హావనూరు

- బీసీ రిజర్వేషన్ల సాధనకు విశేష కృషి
- శతజయంతి వేడుకల్లో మాజీ మంత్రి లలితా నాయక్

బెంగళూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వెనకబడిన వర్గాలు అభివృద్ధి చెందాలని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని పోరాడిన ప్రొఫెసర్ ఎల్‌జీ హావనూరు బడుగుల బాంధవుడు అని మాజీ మంత్రి బీటీ లలితా నాయక్ అన్నారు. హావనూరు శతజయంతిని నగరంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు న్యాయశాఖ మంత్రిగా వ్యవహరించిన హావనూరు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన విజయాలను ప్రస్తావించారు. లలితా నాయక్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు దక్కడంలో పోరాటం చేసిన ప్రముఖ నాయకుల్లో ఎల్‌జీ హావనూరు ఒకరన్నారు. రాష్ట్రంలో ఒక్కలిగ, లింగాయత వర్గాల ప్రాబల్యం అధికంగా ఉన్న తరుణంలో వెనుకబడిన వర్గాలకు కనీస రాజకీయ గుర్తింపు లేదని విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరుణంలో 1960 దశకంలో అప్పటి మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రి బీడీ జత్తి సూచనతో నాగనగౌడ అధ్యక్షతన బీసీ వర్గాల కమిషన్ ఏర్పాటైందన్నారు. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ కల్పించే ఉద్దేశ్యంతో కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. 1962లో నివేదికను అప్పటి ముఖ్యమంత్రి నిజలింగప్పకు సమర్పించారని నివేదికలో రెండు కేటగిరీలు ప్రస్తావించారన్నారు. ఏ వర్గానికి 28శాతం, బీ వర్గానికి 22శాతం రిజర్వేషన్ కేటాయించారన్నారు. అయితే రిజర్వేషన్లలో అసలైన వెనుకబడినవర్గాలకు అన్యాయం జరిగిందని పలువురు అభ్యంతరం వ్యక్తం చేసినా ప్రయోజనం లేకపోయిందన్నార. ఇలా 15ఏళ్లపాటు సాగిన పోరాటం అనంతరం బీసీ వర్గాల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దేవరాజ్ అరసు సూచనతో హావనూరు నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు. 1972లో కమిషన్ ఏర్పాటు కాగా 1977లో నివే దిక సమర్పించగా ఆమోదం దక్కిందన్నారు. ఇది వెనుకబడిన వర్గాల ఉన్నతికి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన వర్గాల సమాఖ్య పదాధికారులు, మాజీ మంత్రి బీటీ లలితా నాయక్, ఎణ్ణెగెరె వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.48 (బుధ వారం సాయంత్రం)

సెహరీ : 5.07 (గురువారం ఉదయం)

డిమాండ్ల సాధనకు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల ధర్నా 7

లింగసుగూరు పురసభ
కమిషనర్ సస్పెన్షన్

రాయచూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని లింగసుగూరు పురసభ కమిషనర్‌గా పని చేస్తున్న రెడ్డి రాయనగౌడ సస్పెండ్‌కు గురయ్యారు. నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఆయన పై వచ్చిన ఆరోపణలు రుజువు కావడంతో జిల్లాధికారి నితీశ్ ఆయనను విధుల నుంచి తొలగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మస్కి పురసభ కమిషనర్‌గా పని చేసిన రెడ్డి రాయనగౌడ పురసభ ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి రూ.1.57 కోట్ల నిధులను దుర్వినియోగం చేశాడని కర్ణాటక రక్షణ వేదికకు చెందిన నాయకు లు జిల్లాధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపిన జిల్లాధికారి ఆరోపణలు రుజువు కావడంతో చర్యలు తీసుకున్నారు.



కమిషనర్ రెడ్డి రాయనగౌడ



నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

అన్నదాతను ఆదుకోనలేరా..?

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల నిరసన

బళ్లారి రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పంట దిగుబడులను కొనుగోలు చేయడంలో అధి కారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బళ్లారి నగరంలో మంగళవారం అన్నదాతన ఆందోళన చేపట్టారు. ఏఐకేకేఎంఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో సంఘం జిల్లా అధ్యక్షుడు గోవింద్ మాట్లాడుతూ కష్టపడి పండించిన పంటను కొనడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని, రైతు సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జొన్న, మొక్కజొన్న రిజిస్ట్రేషన్, కొనుగోలు ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని కోరారు. రిజిస్ట్రేషన్ సమస్య, జీపీఎస్ లాగిన్ సర్వర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. మొక్కజొన్న సేకరణ ప్రక్రియలో అవకతవకలను నిరోధించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. నగరంలో రైతులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రంగోలి రాజా బసవరాజు, ఓబుళేషు, కుబేర యర్రప్ప పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి
- అట్టహాసంగా ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా
- ఉమ్మడి జిల్లా, కర్ణాటకలో 128 మంది విజేతల ఎంపిక



అనంతపురంలోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన 'ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్' లక్కీడ్రా కార్యక్రమంలో ప్రథమ బహుమతి కూపన్ తీస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, చిత్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, అనంతరాముడు తదితరులు

అనంతపురం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి దినపత్రిక అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అన్నారు. 'మా అక్షరం... మీ ఆయుధం' నినాదంతో రెండు దశాబ్దాల క్రితం పునఃప్రారంభమైన ఆంధ్రజ్యోతి.. ప్రజా సమస్యల పరిష్కార గొంతుకగా మారిందని అన్నారు. ఆంధ్రజ్యోతి అనంతపురం యూనిట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 'ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్' లక్కీ డ్రా కార్యక్రమంలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ అనంతరాముడుతో కలిసి ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్ణాటక నుంచి వచ్చిన 12,500కు పైగా కూపన్ల నుంచి వారు విజేతలను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, 125 కన్సొలేషన్ బహుమతుల విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి కూపన్‌ను పరిటాల సునీత, రెండో బహుమతి కూపన్‌ను పల్లె సింధూరా రెడ్డి, మూడో బహుమతి కూపన్‌ను అనంతరాముడు తీశారు. విజేతలకు వారు స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. పునఃప్రారంభం నుంచి పాఠకులకు వార్తలే కాకుండా సామాజిక అంశాలను చేరవేయడంలో ఆంధ్రజ్యోతి ముందుందని (తరువాయి 6లో)



ద్వితీయ బహుమతి కూపన్ తీస్తున్న సింధూరారెడ్డి



తృతీయ బహుమతి కూపన్ తీస్తున్న అనంతరాముడు

ప్రథమ బహుమతి (బైక్): టి. స్వప్న, కదిరి
ద్వితీయ (ఫ్రిడ్జ్): పి. మహబూబ్ పీరా, కణేకల్లు
తృతీయ (టీవీ): ఆర్. మహాలక్ష్మి, ధర్మవరం

యూకే అండ్ కోతో రీపోస్ ఒప్పందం

బెంగళూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మిడ్-టు-ప్రీమియం మ్యాట్రెస్ రంగంలో పేరొందిన రీపోస్ సంస్థ తన వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు ప్రముఖ వ్యాపార సలహాసంస్థ యూకే అండ్‌కోతో ఒప్పందం కుదుర్చుకుంది. మ్యాట్రెస్ రంగంలో పదేళ్ల అనుభవం, 17 రాష్ట్రాలలో కొనసాగుతున్న రీపోస్ మ్యాట్రెస్ సంస్థ తన వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోదలిచింది. ఇందుకు యూకే అండ్ కో ఫౌండర్, సలహాదారుడు ఉల్లాస్‌కామత్ నాయకత్వంలో అమ్మకాలు, మార్కెటింగ్, పంపిణీ, ఆర్థిక ప్రణాళికలను మెరుగు సాధ్యమైందని రీపోస్ మ్యాట్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ బాలచందర్ తెలిపారు. జాయింట్ ఎండీ రామనాథ్‌భట్ మాట్లాడుతూ ఆధునిక స్లీప్ సాంకేతికలతో రీపోస్ మ్యాట్రెస్ అందుబాటులోకి తెస్తున్నట్టు తెలిపారు.



ఒప్పంద కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు

వరుస వాహనాల ఢీ.. ఇద్దరి మృతి

- 15 మందికి తీవ్రగాయాలు

బెంగళూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): చామరాజనగర జిల్లా కొళ్ళేగాల తాలూకాలోని సిద్దయ్యనపుర గ్రామంలో వరుస వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా 15మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం ఉదయం బైక్, టాటా ఏస్, కేఎస్ఆర్టీసీ బస్సు వాహనాలు వరుసగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో టాటా ఏస్‌లో ప్రయాణిస్తున్న కొళ్ళేగాల తాలూకా బాణూరు గ్రామానికి చెందిన రాజమ్మ (53), శృతి (30)లు మృతి చెందారు. బైక్ నడుపుతున్న ప్రకాశ్, బస్సు డ్రైవర్ రాజశేఖర్, టాటా ఏస్‌లోని బాణూరు గ్రామానికి చెందిన 13మంది గాయపడ్డారు. క్షతగాత్రులను కొళ్ళేగాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం మైసూరు ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. కొళ్ళేగాలలో తిథి కార్యక్రమం ముగించుకుని టాటా ఏస్ వాహనంలో వస్తుండగా బైక్ ఓవర్‌టేక్ చేయబోయి టాటా ఏస్‌ను ఢీ కొంది. దీంతో అదుపు తప్పిన టాటా ఏస్ వాహనం ఎదురుగా వచ్చిన కేఎస్ఆర్టీసీ బస్సును ఢీ కొంది. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై కొళ్ళేగాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



ప్రమాద స్థలంలో బస్సు, టాటా ఏస్

కూలిన భారీ రావి చెట్టు

దొమ్మసంద్ర, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): 300 సంవత్సరాల నాటి భారీ రావి చెట్టు కుప్పకూలింది. ఆనేకల్ శివారులోని మాయసంద్ర గ్రామంలోని ధర్మరాయస్వామి దేవాలయం సమీపాన ఉన్న రావిచెట్టు భారీ ఈదురు గాలుల కారణంగా సోమవారం సాయంత్రం కూలిపోయింది. చెట్టుకింద ఉన్న రెండు బస్సులు, ఒక టెంపో, ఒక టెంపోట్రావెలర్ పూర్తిగా దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లలేదు. కూకటివేళ్లతో సహా చెట్టు కూలిపోవడంపై గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఆలయానికి వచ్చే భక్తులు రావిచెట్టు కింద తీరేవారు. కాగా మంగళవారం చెట్టుకొమ్మలు, ఇతరత్రా తొలగించే ప్రక్రియలో అధికారులు నిమగ్నమయ్యారు.



కూలిన చెట్టు

విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి

అట్టహాసంగా ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా



కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రాకు హాజరైన పాఠకులు



కన్సొలేషన్ బహుమతుల ఎంపిక

కన్సొలేషన్ బహుమతుల విజేతలు...

పేరు	ప్రాంతం
1. ఇల్లూరు సురేంద్రగుప్త	పామిడి
2. జి. హీరాలాల్‌రావు	గుంతకల్లు
3. ఎస్. గౌతమ్	ముదిగుబ్బ
4. ఎ. విజయలక్ష్మి	తాడిపత్రి
5. హేమావతి	అనంతపురం
6. ఎస్. నరసింహులు	కదిరి
7. జి. రమాబాయి	గుత్తి ఆర్ఎస్
8. పి. కొండయ్య	తాడిపత్రి
9. బి. శ్రీనివాసులు	నల్లచెరువు
10. ఎస్. రహంతుల్లా	ధర్మవరం
11. ఎం. ఫక్రుద్దీన్	అనంతపురం
12. కె. ఖసీఫా	గుంతకల్లు
13. పి అరుణశ్రీ	అనంతపురం
14. జి. చెన్నకేశవులు	హిందూపురం
15. ఎం. అబ్దుల్ రహిమాన్	హిందూపురం
16. కె. నాగసుధ	అనంతపురం
17. ఆకుల రాజ	అనంతపురం
18. డి. శ్రీచందన	ధర్మవరం
19. పి. సరోజమ్మ	అనంతపురం
20. ఎస్. ధనుంజయకుమార్	ఆత్మకూరు
21. జి. రాజ్యలక్ష్మి	గుంతకల్లు
22. సి. సౌజన్య	అనంతపురం
23. ఎం. సుజాత	కదిరి
24. డి. రామాంజనేయులు	అనంతపురం
25. ఎస్. తులసి	హిందూపురం
26. సాయిగణేష్	అనంతపురం
27. ఎస్. ఉమాదేవి	కొత్తచెరువు
28. డి. రమీజా	అనంతపురం
29. కె. సత్యప్రసాద్‌రావ్	మాలాపురం
30. బి. తనూజ	అనంతపురం
31. పి. హరి	శింగనమల
32. జి. యశోద	రాయదుర్గం
33. సి. గోవిందరాజులు	తాడిపత్రి
34. ఎ. మల్లికార్జున	అనంతపురం
35. కె. సురేష్‌బాబు	నల్లమాడ
36. సి. సరోజమ్మ	గుంతకల్లు
37. కె. నిజాముద్దీన్	పామిడి
38. డి. వెంకటరాజు	పెద్దపప్పూరు
39. ఎస్. చలపతి	అనంతపురం
40. వెంకటతులసి	అనంతపురం
41. ఎన్. పరమేష్	అనంతపురం
42. వి. శ్రీనివాసులు	అనంతపురం
43. బి. సత్యనారాయణ	కృష్ణాపురం
44. ఎస్. శ్రీనివాసులు	అనంతపురం
45. కె. శ్వేత	కదిరి
46. మాల ఆనందమ్మ	బెళుగుప్ప
47. పి. హరికృష్ణ	అనంతపురం
48. ఎం. సత్యనారాయణ	అనంతపురం
49. శివశంకర్	కదిరి
50. ఆర్. సరస్వతి	రాయదుర్గం
51. రామాయణం సరస్వతి	అనంతపురం
52. జి. నాగరాజు	ధర్మవరం
53. జే. మహేశ్వరీ	నార్పల
54. బి. గీతిక	అనంతపురం
55. సి. నాగరాజు	అనంతపురం
56. జి. సుశీల	గుంతకల్లు
57. జి. జయలక్ష్మి	తాడిపత్రి
58. వి. భరత్‌కుమార్	గుంతకల్లు
59. కె. రామాంజనేయులు	పెనుకొండ
60. ఏ. ఆదినారాయణ	అనంతపురం
61. జి. విజయలక్ష్మి	అనంతపురం
62. ఎస్. రహంతుల్లా	పెద్దవడుగూరు
63. బి. నాగభూషణం	కంబదూరు
64. సీకేఎస్ బాషా	హిందూపురం
65. కె. శ్రీరాములు	అనంతపురం
66. టి. రాజా	కదిరి
67. ఎం. విజయనాయుడు	గుంతకల్లు
68. ఎస్.వెంకటయ్య	తాడిపత్రి
69. ఎం. భారతి	కదిరి
70. ఆర్. చంద్రసింగ్	గాండ్లపెంట
71. ఎద్దుల కుమార్	గుత్తి
72. వై. విశ్వేశ్వరయ్య	హిందూపురం
73. ఆర్. వీనప్ప	అనంతపురం
74. కె. వెంకటపవన్‌కుమార్	బెంగళూరు
75. ఆర్. ప్రేమాన్విత	అనంతపురం
76. జి. శ్రీనివాసులు	బత్తలపల్లి
77. శ్రీలక్ష్మి	బెంగళూరు
78. వై. శ్రీపతి	అనంతపురం
79. సి. రామముని	అనంతపురం
80. కె. చంద్రశేఖర్	యాడికి
81. చేతన్‌సాయి	అనంతపురం
82. పి. కిరణ్‌కుమార్	బెంగళూరు
83. జి. శివప్రకాష్	యాడికి
84. జి. శ్రీనివాసులు	శెట్టూరు
85. వి. వెంకటేశులు	డి. హోన్నూరు
86. ఎం. ఖాదర్‌బాషా	తాడిపత్రి
87. సి. పార్వతి	అనంతపురం
88. ఎం. నవీన్‌కుమార్	ముదిగుబ్బ
89. కె. సీతాలక్ష్మి	బెంగళూరు
90. కేవీ మయాంక్‌సాయి	అనంతపురం
91. ఎస్. మల్లికార్జున	గుంతకల్లు
92. ఏ. రామాంజనేయులు	గుత్తి
93. పి. నరసింహులు	ధర్మవరం
94. జి. జయప్రకాష్	మామిళ్లకుంట క్రాస్
95. శ్రీ దివ్య సిల్క్స్ అండ్ శారీస్	ధర్మవరం
96. పి. త్రిపుర	బుక్కరాయసముద్రం
97. డీకేఎల్ సురేష్‌బాబు	హిందూపురం
98. బి. జయరంగప్ప	అనంతపురం
99. బి. ఉదయభాస్కర్	ఉరవకొండ
100. బి. రాజేంద్రప్రసాద్	కక్కలపల్లి
101. ఎం. విశ్వేశ్వరయ్య	కదిరి
102. బి. నవ్య తేజస్విణి	మామిళ్లకుంట క్రాస్
103. జి.పుల్లయ్య	తాడిపత్రి
104. వై. పుష్పలత	అనంతపురం
105. బి. ఆనంద్	రుద్రంపేట
106. జీ.ఎల్. వెంకటేష్‌గుప్త	హిందూపురం
107. బి. నాగలిఖిత్	అనంతపురం
108. జి. త్రివిక్రమ్ రాజు	బళ్లారి
109. టి. కవిత	అనంతపురం
110. సి. రామ్మోహన్‌రెడ్డి	ఎన్‌పీ కుంట
111. జి. రహీమ్ బాష	అనంతపురం
112. ఎ. చిట్టమ్మ	ఉరవకొండ
113. కేవీ నాగరాజు	బెంగళూరు
114. బి. వామిక	అనంతపురం
115. బి. కుళ్లాయప్ప	బళ్లారి
116. ఎస్. జానకీరాములు	అనంతపురం
117. జే. రాజేంద్రప్రసాద్	అనంతపురం
118. సి. సువార్తమ్మ	బళ్లారి
119. ఓంకార్	ఆకుతోటపల్లి
120. ఎస్. రాజేశ్వరీ	అనంతపురం
121. విజయ్‌కుమార్	అనంతపురం
122. జి. చంద్రశేఖర్	వజ్రకరూరు
123. ఆర్. రమేష్	పెనుకొండ
124. ఎస్. అబ్దుల్ జిలాన్	మడకశిర
125. డి. లోకేష్	గార్లదిన్నె



పట్టలేనంత ఆనందంగా ఉంది



ఆంధ్రజ్యోతి పత్రికను రెండేళ్లగా కొనుగోలు చేస్తున్నాం. పేపర్‌లో వచ్చిన కూపన్లను కార్యాలయానికి పంపాం. లక్కీ డ్రాలో మూడో బహుమతిగా టీవీ వరించింది. ఫోన్ చేసి విషయం తెలియజేయగానే పట్టలేనంత ఆనందం కలిగింది. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు.

- మహాలక్ష్మి, లక్ష్మీచెన్నకేశవపురం, ధర్మవరం

చాలా ఆనందంగా ఉంది..



ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో ద్వితీయ బహుమతి రావడం చాలా ఆనందంగా ఉంది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి నాకు ఫోన్ చేసి బహుమతి పొందారని చెప్పడంతో ఎంతో సంతోషించాను. మూడేళ్లుగా ఆంధ్రజ్యోతి పాఠకుడిగా ఉన్నాను. ప్రతి రోజూ ఆంధ్రజ్యోతి పత్రికను చదువుతుంటాను. విలువలు కలిగిన పత్రిక ఆంధ్రజ్యోతి. అలాంటి పత్రిక ద్వారా ద్వితీయ బహుమతిగా రిఫ్రిజిరేటర్ గెలుచుకోవడం ఆనందంగా ఉంది.

-మహబూబ్‌పీరా, కణేకల్లు

సంతోషంగా ఉంది..



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లాటరీలో మొదటి బహుమతి రావడం సంతోషంగా ఉంది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నాకు ఫోన్ చేసి విషయం చెప్పడం మరిచిపోలేని అనుభూమతి. పదేళ్ల క్రితం నాకకు కన్సొలేషన్ బహుమతి వచ్చింది. మేము ఆంధ్రజ్యోతి అభిమానులం. పన్నెండేళ్లుగా క్రమం తప్పకుండా కొని చదువుతున్నాం. ఆంధ్రజ్యోతిలో ఉన్నది ఉన్నట్లు రాస్తారు. నైతిక విలువలు పాటిస్తారు. కూపన్లు పంపడానికి నా భర్త విశ్వనాథ్ సహకరించారు.

- టి. స్వప్న, కదిరి

(5వ పేజీ తరువాయి)

వారు అన్నారు. ఆంధ్రజ్యోతిని ఆదరిస్తున్న పాఠకులకు ఇలాంటి బహుమతులు మరింత ఉత్తేజాన్ని ఇస్తాయని అన్నారు. 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' పేరిట ఇటీవల ప్రారంభించిన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో భాగం కావడం అభినందనీయమని అన్నారు.

సరదా సన్నివేశం

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా కార్యక్రమంలో సరదా సన్నివేశం చోటుచేసుకుంది. మొదటి విజేతను ఎంపిక చేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, విజేత టి.స్వప్నకు ఫోన్ చేశారు. ఆమె భర్త ఫోన్ లిఫ్ట్ చేయగా.. 'స్వప్న లక్కీ డ్రాలో మొదటి బహుమతి బైక్ గెలుచుకున్నారు..' అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఆయన థాంక్యూ మేడం అంటూనే పక్కనే ఉన్న స్వప్నకు ఫోన్ ఇచ్చారు. ఆమెతో ఎమ్మెల్యే కాసేపు సరదాగా మాట్లాడారు. 'మీకు బైక్ తోలడం వచ్చా?' అని అడిగారు. ఇదే సందర్భంలో మరోమారు ఫోన్ అందుకున్న స్వప్న భర్త, 'మేడమ్... మీరు తీసిన మొదటి బహుమతి కూపన్ మాదే వచ్చింది...' అని మరోమారు ధన్యవాదాలు తెలిపారు. 'బైక్ మీరు తీసుకుంటారు కదా.. మీ భార్య స్వప్నకు స్కూటర్ తీసివ్వండి' అని ఎమ్మెల్యే అనడంతో అటువైపు నుంచి నవ్వులు వినిపించాయి. లక్కీ డ్రాలో పాల్గొనేందుకు వచ్చిన పాఠకుల్లోనూ అదే ఆనందం కనిపించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి రెండో బహుమతి విజేతను ఎంపిక చేసేందుకు తీసిన కూపన్‌లో కణేకల్లుకు చెందిన మహబూబ్ పీరా పేరు వచ్చింది. ఆయనకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే.. 'రంజాన్ మాసంలో మీకు బహుమతి వచ్చింది..' అని అభినందనలు తెలియజేశారు. మూడో బహుమతి కూపన్‌ను అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ అనంతరాముడు తీయగా.. ధర్మవరం పట్టణానికి చెందిన మహాలక్ష్మి పేరు వచ్చింది. తన కాలేజీ పేరు అనంత లక్ష్మి.. విజేత మహాలక్ష్మి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విజేతకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ గోపాల్‌నాయుడు, బ్యూరో ఇన్‌చార్జి వెలుగు రామకృష్ణుడు, ఏబీఎన్ ప్రతినిధి బొబ్బూరి సురేష్‌బాబు, ప్రకటనల విభాగం డిప్యూటీ మేనేజర్ మారుతీప్రసాద్, డిప్యూటీ సర్కులేషన్ మేనేజర్ నారాయణస్వామి నాయక్, ప్రొడక్షన్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ రమేష్, టెక్నికల్ హెడ్ నవీన్ కుమార్, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.



లక్కీడ్రా తీస్తున్న పాఠకులు

గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైలు

గుంతకల్లు, మార్చి25(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బెంగళూరు-కలబురగి మధ్య (వయా గుంతకల్లు) అప్ అండ్ డౌన్ ట్రిప్ ప్రత్యేక రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎస్ఎంవీటీ బెంగళూరు-కలబురగి ప్రత్యేక రైలు (నం. 06519) ఈనెల 28వ తేదీ రాత్రి 9.15 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.40 గంటలకు కలబురగికి చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణపు రైలు (నం.06520) ఈనెల 29వ తేదీ ఉదయం 9.35 గంటలకు కలబురగిలో బయలుదేరి అదేరోజు రాత్రి 8 గంటలకు బెంగళూరు చేరుకుంటుందని తెలియజేశారు. ఈ రైలు యల్హంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, యాద్గిర్, షంషాబాద్ స్టేషన్ల మీదుగా గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు.

వసూళ్ల లక్ష్యం రూ.19.79 కోట్లు

మార్కెట్ కమిటీలకు టార్గెట్లు

అనంత జిల్లాకు రూ.13.93కోట్లు..

శ్రీసత్యసాయి జిల్లాకు రూ.5.86 కోట్లు

అనంతపురంరూరల్, మార్చి25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మార్కెట్ కమిటీలకు సంబంధిత ఉన్నతాధికారులు లక్ష్యాలను నిర్ణయించారు. స్థానిక జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ కార్యాలయంలో ఆర్జేడీ రామాంజనేయులు మంగళవారం మార్కెట్ యార్డుల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. రెండు జిల్లాల్లోని మార్కెట్ కమిటీలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్కెట్ ఫీజు వసూళ్ల టార్గెట్లు కేటాయించారు. అనంతపురం జిల్లాలోని తొమ్మిది కమిటీలకు రూ.13.93 కోట్లు నిర్ణయించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని 8 మార్కెట్ యార్డులకు రూ.5.86కోట్ల లక్ష్యాలను నిర్దేశించారు. ఈసందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ.. గతేడాది మార్కెట్ కమిటీల లక్ష్యాలు, వసూళ్లను దృష్టిలో ఉంచుకుని టార్గెట్లు నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీలు సత్యనారాయణ చౌదరి, మూర్తి, ఆయా యార్డుల కార్యదర్శులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ	పన్ను వసూళ్ల లక్ష్యం
అనంతపురం	రూ.5.25 కోట్లు
గుత్తి	రూ.29 లక్షలు
గుంతకల్లు	రూ.75 లక్షలు
కళ్యాణదుర్గం	రూ.70 లక్షలు
రాప్తాడు	రూ.51 లక్షలు
రాయదుర్గం	రూ.1.84 కోట్లు
శింగనమల	రూ.1.22 కోట్లు
తాడిపత్రి	రూ.2.42 కోట్లు
ఉరవకొండ	రూ.95 లక్షలు
ధర్మవరం	రూ.64లక్షలు
గోరంట్ల	రూ.78 లక్షలు
హిందుపురం	రూ.2.10 కోట్లు
కదరి	రూ.95 లక్షలు
మడకశిర	రూ.24 లక్షలు
పెనుకొండ	రూ.20 లక్షలు
పుట్టపర్తి	రూ.80 లక్షలు
తనకల్లు	రూ.15 లక్షలు

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్



అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ

మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఐదుగురు నిందితులు..

18 ద్విచక్రవాహనాల స్వాధీనం

అనంతపురం క్రైం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాలు చోరీ చేసే అంతర్ జిల్లా ముఠాలను అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. సీసీఎస్, వన్‌టౌన్, త్రీటౌన్ పోలీసులు సంయుక్తంగా ఐదుగురిని అదుపులోకి తీసుకుని, రూ.16లక్షల విలువైన 18 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు ఎస్పీ డీవీ రమణమూర్తి మంగళవారం కేసు వివరాలను వెల్లడించారు.

నిందితులు వీరే..

అనంతపురం భవానీనగర్‌కు చెందిన వనరస జితేంద్ర, ఇందిరానగర్‌కు చెందిన షేక్ తౌహిత్, కదిరి మండలం ముత్యాల చెరువుకు చెందిన నల్ల నాచప్పగారి గణేష్, నూర్ మహమ్మద్, ఓ బాలుడు.

ముఠాలుగా ఏర్పడి..

పట్టుబడిన ఐదుగురు ముఠాలుగా ఏర్పడి అనంతపురం, కడప జిల్లాలలో ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్లారు. మద్యం, జూదానికి బానిసలై.. డబ్బుకోసం చోరీలకు పాల్పడ్డారు.

● వనరస జితేంద్ర అలియాస్ సిద్దు ఒక్కడే చోరీలకు పాల్పడేవాడు. ఇతను డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఒక్కడే వెళ్లి పార్కింగ్ ప్రదేశాల్లో ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్లాడు. ఇతనిపై అనంతపురం టూటౌన్, త్రీటౌన్, రూరల్, గుత్తి పోలీస్‌స్టేషన్ల పరిధిలో 8 కేసులున్నాయి.

● షేక్ తౌహిద్ అలియాస్ సోనూ మరో బాలుడితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. కార్పెంటర్‌గా పనిచేసే షేక్ తాహిద్, అతడి స్నేహితుడు (మైనర్) దొంగతనాలకు పాల్పడ్డారు. అనంతపురం వన్‌టౌన్, ధర్మవరం టూటౌన్ పోలీసస్టేషన్ల పరిధిలో ఇద్దరిపై ఆరేసి కేసులున్నాయి. మైనర్‌పై రెండు బైక్ చోరీ కేసులున్నాయి.

● నల్లనాచప్ప గారి గణేష్ బేల్దారిగా, నూర్ మహమ్మద్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరిదీ ఒకే ఊరు.. స్నేహితులు. వీరిపై ఆరు కేసులున్నాయి. ఐదు కేసులు కడప జిల్లాలో, ఒక కేసు అనంతపురంలో నమోదైంది.

● ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనంతపురం సీసీఎస్, వన్‌టౌన్, త్రీటౌన్ సీఐలు జైపాల్‌రెడ్డి, ఇస్మాయిల్, రాజేంద్రనాథ్‌యాదవ్, శాంతిలాల్, తమ సిబ్బందితో ప్రత్యేక బృందంగా ఏర్పాడ్డారు. విశ్వసనీయ సమాచారం మేరకు అనంతపురంలోని ఎస్‌జేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నిందితులను అరెస్ట్ చేశారు.

వృద్ధురాలి అనుమానాస్పద మృతి



లక్ష్మీదేవి (ఫైల్)

యాడికి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన చెన్నంశెట్టి లక్ష్మీదేవి (80) మృతి అనుమానాస్పదంగా మారింది. స్థానిక హైస్కూల్ సమీపాన ఉన్న వంకలో గుర్తు తెలియని మహిళ మృతదేహం పడి ఉందని మంగళవారం పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ వెంకటరమణయ్య, ఏఎస్ఐ వెంకటేష్ సిబ్బందితో కలిసి వంక వద్దకు వెళ్లారు. కంపచెట్ల మధ్య కుక్కలు పీక్కు తింటున్న ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆ మహిళ ఆనవాళ్లు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. ఈనెల 18న యాడికిలోని ఆంజనేయస్వామి గుడి ఎదురుగా నివాసం ఉంటున్న మతిస్థిమితం చెన్నంశెట్టి లక్ష్మీదేవి కనబడటం లేదన్న విషయం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. సోషల్‌మీడియాలో సమాచారం పెట్టిన నెంబర్‌కు పోలీసులు మృత దేహం వద్ద నుంచే ఫోన్‌చేసి వివరాలు వెల్లడించారు. వెంటనే మృత దేహం వద్దకు రావాలని తెలిపారు. సమాచారం అందుకున్న మల్లికార్జున అనే వ్యక్తి అక్కడికి వచ్చి మృతి చెందినది తమ తల్లి అని, పేరు చెన్నంశెట్టి లక్ష్మీదేవి అని తెలిపారు. మృతదేహంపై చీర, ఆమె తలవెంట్రుకలు, మెడలోని నల్లపూసల దండ ఆధారంగా ఆమె తన తల్లి అని గుర్తించాడు. మతిస్థిమితం లేక వారంరోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయిందని, ఎంత గాలించినా ఆమె ఆచూకీ లభించలేదని తెలిపారు. మల్లికార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త లక్ష్మయ్య, వివాహితులు అయిన ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కలుషితమైనా కానరాదా..?

● అభివృద్ధికి నోచుకోని ఇండ్లుకెరె చెరువు ● అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

ముళబాగిలు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): తాలూకాలో 1500 సంవత్సరాల చరిత్ర కల్గిన కేజీఎఫ్ రోడ్డులోని ఇండ్లుకెరె చెరువు నిర్వహణ బాధ్యతను ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. చెరువులో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ చాలావరకు గుర్రపుడెక్క ఆవరించడంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తప్పదని స్థానికులు వాపోతున్నారు. జిల్లా పంచాయతీ, నగరసభ, చిన్ననీటిపారుదలశాఖ అధికారులు ఎవరుగానీ సక్రమంగా స్పందించడం లేదని జిల్లా కాంగ్రెస్ మత్స్యవిభాగం అధ్యక్షుడు పాలూరు రంగనాథ్ ఆరోపించారు. వందలాది సంవత్సరాల చరిత్ర కల్గిన చెరువు క్రమేణా కలుషితం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుచుట్టూ కంచె వేసి చెత్తాచెదారం చేరకుండా నిరోధించాలని కోరారు. చేపల పెంపకానికి చెరువును వేలం వేస్తారని, అయితే అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

విజయనగర రాజుల కాలంలో ఈ చెరువు నిర్మితమైందని తెలుస్తోంది. సుమారు 13 హెక్టార్ల 87 గుంటలలో చెరువు విస్తరించి ఉంది. పురాణ ప్రసిద్ధమైన అంజనాద్రి కొండనుంచి వచ్చే వర్షపునీరు ఇతర చెరువుల నీరు ఈ చెరువులోకి చేరుతుంది. గతంలో చెరువులో శుద్ధమైన నీరు ఉండేదని, పవిత్రమైన తీర్థంగా భావించేవారని, తాగునీటికి ఈ చెరువునీరే ఆధారంగా ఉండేదని స్థానికుల ద్వారా తెలుస్తోంది.

కొరవడిన స్వచ్ఛత

పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే సామర్థ్యం ఉన్న ఈ చెరువు ఇటీవల కలుషితమైంది. పట్టణంలో పలువురు చెత్తా చెదారం చెరువులోకి పడేస్తున్నారు. దీనికి తోడు చుట్టుపక్కల ప్రాంతాలనుంచి ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువులోకి చేరుతున్నాయి. అంతేకాక చుట్టుపక్కల ఉన్న దుకాణాలు, హోటళ్లు, కసాయిఖానాలు, బార్‌ల నుంచి తలెత్తే వ్యర్థాలను ఇక్కడే పడేస్తున్నారు. నీటి కొరత తలెత్తితే ప్రశ్నించే ప్రజలు స్థానిక చెరువు కలుషితం అవుతున్నా పట్టించుకోవడం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెరువు మరింత కలుషితమవుతోంది. చెరువుకట్ట ప్రాంతాలలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఈ మార్గంలో సంచరించాలంటే దుర్గంధంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిపై నగరసభ కమిషనర్ వీ శ్రీధర్ స్పందిస్తూ ఇండ్లుకెరె నగరసభ పరిధిలోకి రాదని అయినప్పటికీ అప్పుడప్పుడు చెత్తా చెదారాన్ని తొలగిస్తున్నామన్నారు. కాగా చెరువును నగరసభకు అప్పగిస్తే తప్పకుండా అభివృద్ధి చేస్తామన్నారు.



గుర్రపుడెక్కతో నిండిన చెరువు


కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

కదిరి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు మురళీ మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపిన వివరాల మేరకు..ఓడీసీ మండలానికి చెందిన కల్పనను మురళీ ప్రేమించాడు. మూడు నెలల కిందట పెళ్లి కూడా చేసుకున్నారు. పెళ్లి అయిన కొద్ది రోజులకే కల్పనను గ్రూప్ 1 కోచింగ్ కోసం హైదరాబాద్‌కు పంపించాడు. కోచింగ్ అనంతరం కల్పన నేరుగా తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లిపోయింది. దాదాపు నెల అవుతున్నా కల్పన రాకపోవడంతో మురళీ పట్టణంలోని తన ఇంటిలో మంగళవారం ప్రమాదకర రసాయనిక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు మురళీని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం బత్తలపల్లి ఆర్డీటీకి తరలించారు.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాయ్...

దివాకర్ల తిరుపతి శాస్త్రి (జయంతి)



తిరుపతి వేంకటకవులుగా పేరొందిన వారిలో ఒకరైన దివాకర్ల తిరుపతి శాస్త్రి 1872 మార్చి 26న పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతంలో జన్మించారు. తండ్రి వెంకటావధాని కూడా గొప్ప వేదపండితుడు, సూర్యోపాసకుడు. తెలుగు సాహిత్యంలో చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, దివాకర్ల తిరుపతి శాస్త్రిలు తిరుపతి వేంకటకవులుగా, జంట కవులుగా ప్రసిద్ధి చెందారు. వీరిద్దరూ ఇంచుమించు వంద సంస్కృత, తెలుగు గ్రంథాలు, నాటకాలు, అను వాదాలు రాశారు. అవధానాల్లో వీరి పాండిత్యం, ప్రతిభ, చమత్కార చాతుర్యం ఎంతో ప్రసిద్ధి చెందారు. పాండవ ఉద్యోగ విజయములు అనే నాటకంలోని పద్యాలు తెలుగునాట ఊరూరా పండిత, పామరుల నోట మారుమోగాయి. మహాభారత నాటకాలలో బావా ఎప్పుడు వచ్చితీవు, చెల్లియో చెల్లకో, జెండాపై కపిరాజు వంటి పద్యాలు ఆరంభ పదాలు తెలియని తెలుగువారు ఉండరంటే అతిశయోక్తి కాదు. 1920 నవంబరులో పరమపదించారు.

సామవేదం జానకిరామ శర్మ (జయంతి)



సామవేదం జానకిరామ శర్మ 1932 మార్చి 26న పశ్చిమ గోదావరి జిల్లాలో జన్మించారు. తెలుగు, సంస్కృత భాషలలో పండితుడు, సాహితీవేత్త, కవి. రంగరాయ మెడికల్ కళాశాల, పీఆర్ కళాశాలల్లో ఆంగ్ల విభాగాధిపతిగా వ్యవహరించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో కీలక ప్రసంగాలు చేశారు. కథలు, చిన్నకథలు, పుస్తకాలు రచించారు. ఆయన రచించిన 'పాశాని' నాటకం ఆకాశవాణిలో ప్రసారమైంది. దేశిరాజు రామ చంద్రరావు మెమోరియల్ అవార్డు, జ్యేష్ట లిటరసీ అవార్డు, ఇతర పురస్కారాలు అందుకున్నారు. 2011 డిసెంబరులో కన్నుమూశారు.

అవధూత బాబా శివానంద (పుట్టినరోజు)



అవధూత శివానంద జీ 1955 మార్చి 26న ఢిల్లీలో జన్మించి రాజస్థాన్‌లో పెరిగారు. స్వామి జగన్నాథ్ బోధనలతో ధ్యానంవైపు దృష్టి సారించారు. శివయోగ్ సంస్థను స్థాపించి ఆధ్యాత్మిక కార్యక్రమాలను, ధ్యానాన్ని విస్తృతం చేశారు. ఢిల్లీ, లఖ్‌నవ్, కార్జత్‌లలో 3 ఆశ్రమాలు ఏర్పాటు చేశారు. సంస్థ 2000 సంవత్సరం నుంచి 30 దేశాలలో వెయ్యికిపైగా ప్రాంతాలలో సేవలందిస్తోంది. ఆధ్యాత్మిక సదస్సులు నిర్వహిస్తున్నారు. సిద్ధ హీలింగ్ అమలు, సామాజిక సేవలకు గాను డివై పాటిల్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

ప్రకాశ్‌రాజ్ (పుట్టినరోజు)



దక్షిణాది భాషలలో రాణించి విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన ప్రకాశ్ రాజ్ 1965 మార్చి 26న బెంగళూరులో జన్మించారు. నటుడిగానే కాక దర్శకుడిగా, నిర్మాతగా, టెలివిజన్ ప్రెజెంటర్‌గా, సామాజిక కార్యకర్తగాను రాణిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మళయాళం, మరాఠీ, హిందీ అన్ని భాషల సినిమాలలో నటించారు. 5 జాతీయ పురస్కారాలు, 8 నంది అవార్డులు, 8 తమిళనాడు రాష్ట్ర సినీ అవార్డులు, 4 సైమా అవార్డులు ఇతరత్రా లెక్కలేనని గౌరవాలు అందుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి, చిత్రదుర్గ జిల్లాలోని బండ్లరహట్టి గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్నారు.

లారీ పేజ్ (పుట్టినరోజు)



ఇంటర్నెట్ దిగ్గజం 'గూగుల్' సహ సంస్థాపకులలో ఒకరైన లారెన్స్ ఎడ్వర్డ్ పేజ్ 1973 మార్చి 26న జన్మించారు. అమెరికన్ కంప్యూటర్ సైంటిస్ట్, ఇంటర్నెట్ ఎంటర్‌ప్రెన్యూర్. అల్ఫాబెట్ బోర్డ్ సభ్యుడు, కంట్రోలింగ్ షేర్ హోల్డర్. టెస్లా మోటార్స్ పెట్టుబడిదారుడు. గూగుల్ సంస్థ ఉద్యోగుల ఓటింగ్ ప్రకారం మోస్ట్ పాపులర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్‌గా గుర్తింపు పొందారు. గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఫోర్బ్స్ జాబితా ప్రకారం ప్రపంచ సంపన్నులలో 2024లో ఆరో వ్యక్తిగా నిలిచారు.

రథోత్సవాలను ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్

విజయనగరం (హోస్పేట), మార్చి 25, ఆంధ్రజ్యోతి : తాలుకాలోని వివిధ ప్రాంతాల్లో రథోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చేతులు కలపాలని జిల్లా కలెక్టర్ ఎంఎస్ దివాకర్ అన్నారు. మంగళవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ దేవాలయాల రథోత్సవ సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. హోస్పేట తాలుకాలోని మరియమ్మనహళ్లిలో ఏప్రిల్ 6న లక్ష్మీనారాయణ స్వామి, ఆంజనేయస్వామి జోడు రథోత్సవాలు, ఏప్రిల్ 10న హోస్పేటలో జంబునాథేశ్వర స్వామి రథోత్సవం జరుగుతాయన్నారు. 12న హంపి విరుపాక్షేశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా ప్రదర్శనగా జరుగుతుంది. జాతర, రథోత్సవానికి వివిధ జిల్లాలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, హాజరవుతుందున పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మరియమ్మనహళ్లిలో కొత్త రథం సిద్ధం చేయడంతో ఈ సంవత్సరం మరిన్ని భక్తులు వస్తారని, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, మైక్రోఫోన్లు, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. హోస్పేటలో జంబునాథేశ్వరస్వామి రథోత్సవానికి ఎక్కువ మంది హాజరవుతున్నందున నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి తగిన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

సామాన్యుల వేతనాలు పెరగలేదు

» మాజీ లోకాయుక్త సంతోష్‌హెగ్డే విచారం



ప్రసంగిస్తున్న మాజీ జస్టిస్ సంతోష్‌హెగ్డే

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ద్రవ్యోల్బణంకు అనుగుణంగా సామాన్యుల వేతనాలు పెరగడం లేదని, రాజకీయ నాయకులకు అన్ని సౌలభ్యాలు లభిస్తున్నాయని మాజీ లోకాయుక్త జస్టిస్ సంతోష్‌హెగ్డే అభిప్రాయపడ్డారు. జయనగర్ నేషనల్ కళాశాలలో జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో సామాజిక విలువలు, పరిణామాలు అనే అంశంపై ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ద్రవ్యోల్బణంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. సామాన్యుల వేతనాలు పెరగడం లేదని అయితే ప్రజాప్రతినిధులకు మాత్రం శాసనసభలో ఎటవంటి చర్చ లేకుండా తమ వేతన, భత్యాలను పెంచుకున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులకు రెండు రకాల వేతనాలు వస్తాయని, నెలవారీ వేతనంతోపాటు అసెంబ్లీకి హాజరైతే ప్రత్యేక వేతనం లభిస్తుందన్నారు. అయితే సామాన్యుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. అన్ని విభాగాలలోఅవినీతి పెరిగిందని, ఎవరుగానీ అవినీతి గురించి ఫిర్యాదు చేయడానికి రావడం లేదన్నారు. లోకాయుక్త ప్రజల కార్యాలయమని అయితే ఇక్కడ తగినంత సిబ్బంది లేరన్నారు. అన్ని సంస్థలలోనూ కొరత నెలకొందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఈఎస్ కర్ణాటక అధ్యక్షుడు డాక్టర్ హెచ్ఎస్ సుబ్రహ్మణ్య, కార్యదర్శి వెంకటశివారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ జయదేవప్ప తదితరులు పాల్గొన్నారు.

సాధనతో స్ఫూర్తిగా నిలవాలి



భోజనాలయ ప్రారంభోత్సవంలో హెచ్‌ఎం తదితరులు

బంగారపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కఠోర శ్రమతోనే విజయం సాధ్యమని చక్కగా చదివి ఉత్తీర్ణులై ఉన్నత హోదాలలో కొనసాగి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని కర్ణాటక మాదిరి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణప్ప పిలుపునిచ్చారు. పట్టణంలోని పిఎంశ్రీ కర్ణాటక మాదిరి పాఠశాలలో ఆధునీకరించిన అన్నపూర్ణేశ్వరి భోజనాలయను ప్రారంభించి మాట్లాడారు. అన్నపూర్ణేశ్వరి భోజనాలయ భవనం ఎమ్మెల్యే నారాయణస్వామి తన ప్రత్యేక గ్రాంటుతో నిర్మించారన్నారు. భవనాన్ని ఆధునీకరించేందుకు సీఎస్ఆర్ సంస్థ, ఇండ్రాన్స్ కంపెనీ, సేవక్ ట్రస్టు సహకారం అందించాయన్నారు. పాఠశాలకు 120ఏళ్ల చరిత్ర ఉందని లక్షలాదిమంది విద్యార్థులు చదివారని, ఎంతోమంది ఉన్నతస్థాయి అధికారులుగా కొనసాగారన్నారు. పిల్లలకు గుణాత్మక విద్య అందించేందుకు తల్లిదండ్రులు దృష్టి సారించడంతోపాటు వారి ప్రతిభను గుర్తించి సాధకులుగా ప్రోత్సహించాలన్నారు. ఇండ్రాన్స్ కంపెనీ హెడ్ సుశీల్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, సంస్కారంతోపాటు నైతిక విలువలు నేర్పించడంద్వారా వారు ఉత్తమపౌరులుగా ఎదుగుతారన్నారు. తమ సంస్థ తాలూకా ప్రతి ఏటా ఒక్కో స్కూల్ అభివృద్ధికి శ్రమిస్తోందన్నారు. ఈ సంవత్సరం ఈ పాఠశాలను ఎంపిక చేసి ఎమ్మెల్యే నిర్మించిన భోజనాలయను అభివృద్ధి చేశామన్నారు. తద్వారా విద్యార్థులు చక్కగా భోజనం చేసేందుకు వీలు సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో క్షేత్ర సమన్వయ అధికారి నారాయణస్వామి, ఇండ్రాన్స్ కంపెనీ గిరీశ్, జాన్, కాంట్రాక్టర్ అమృత్‌రాజ్, సుబ్రమణి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కనకమ్మ, సుధారాణి, గజేంద్ర రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల ధర్నా



ఫ్రీడం పార్కులో ప్లకార్డులతో నిరసన

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వంట గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నగరంలోని ఫ్రీడం పార్కులో మంగళవారం ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. సమాఖ్య పదాధికారులు మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి లోకసభలో చెప్పినట్టుగా యునిఫైడ్ గైడ్‌లైన్స్ నియామాల ప్రకారం 15 కిలోమీటర్లకు మించి పనిచేస్తున్న డిస్ట్రిబ్యూటర్లను వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. 15 కిలోమీటర్లకు మించి పంపిణీ చేయకుండా స్టే విధించాలని డిమాండ్ చేశారు. పట్టణాలకు చెందిన డిస్ట్రిబ్యూటర్‌లు గ్రామీణ ప్రాంతాల పరిధిలో అనుమతులు లేకుండా పంపిణీ చేయరాదన్నారు. నిబంధనలు పాటించడంలో గ్రామీణ ప్రాంతాల డిస్ట్రిబ్యూటర్ల పట్ల ఒత్తిడి తెస్తూ సవతి తల్లి ధోరణితో వ్యవహరించడం సరికాదన్నారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా



జేసీ రోడ్డులో ట్యాంకరు వద్ద గుమిగూడిన ప్రజలు

బెంగళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వేసవి ప్రారంభం కావడంతోపాటు నగరంలో పలు చోట్ల వైట్‌ట్యాపింగ్ పనులు కొనసాగుతున్న తరుణంలో కొన్ని ప్రాంతాలలో సజావుగా నీటి సరఫరా సాధ్యం కావడం లేదు. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి బీబీఎంపీ, జలమండలి అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు సిద్ధమయ్యారు. నగరంలోని ప్రధాన రద్దీ రోడ్లలో ఒకటైన జేసీ రోడ్డులో వైట్‌ట్యాపింగ్ పనులు నత్త నడకన సాగుతున్నాయి. మంగళవారం స్థానికంగా ట్యాంకరు ద్వారా నీటిని అందించారు. స్థానికులు ఖాళీ బిందెలతో పెద్దసంఖ్యలో చేరుకుని నీటిని పట్టుకున్నారు.

నల్లగుట్లపల్లిలో ఇంటింటికీ తాగునీరు



పల్లెలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు

చేళూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): చేళూరు తాలూకా చాకవేలు గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లగుట్లపల్లిలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంటింటికీ తాగునీరు సదుపాయాన్ని కల్పించారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇటీవల ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. ఇంటింటికీ పైపుల ద్వారా తాగునీటిని అందచేస్తున్నారు. తద్వారా వేసవిలో నీటి ఎద్దడి ఉండదని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తాలూకావ్యాప్తంగా జల జీవన్ మిషన్ పథకం కింద పలు చోట్ల పైపుల అమరిక, బోర్లు తవ్వే పనులు సాగుతున్నాయి.

బొమ్మసంద్రలో ఉచిత వైద్యశిబిరం



శిబిరం ప్రారంభంలో ప్రముఖులు

బొమ్మసంద్ర, మార్చి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక బొమ్మసంద్ర పారిశ్రామిక వాడలోని వైట్ అకాడమీ పాఠశాలలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఎలక్ట్రానిక్‌సిటీ నిసర్గసేవా సంస్థ సహకారంతో ఉచిత నేత్ర పరీక్షా శిబిరం, ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. యడవనహళ్లిలోని ఆక్స్‌ఫర్డ్ ఆసుపత్రి, కావేరి హాస్పిటల్, వేంకటేశ్వర డెంటల్ కాలేజ్ సహకారం అందించాయి. శిబిరంలో ప్రజలందరికీ పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు చేశారు. పాఠశాల అకాడమీ అధ్యక్షుడు ఆనేకల్ దొడ్డయ్య మాట్లాడుతూ పల్లె నుంచి వచ్చిన తనకు కష్టం ఏమిటో తెలుసునని, వైద్యం ఖరీదు అవుతున్న తరుణంలో సామాజిక సేవల్లో భాగంగా పలు సంస్థల సహకారంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు స్థానికులకు ఉపయోగపడేలా శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. అవసరమైన ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణిమా హెగ్డే, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శివలింగనహళ్లిలో నీటి ఎద్దడి



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్థులు

కంప్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వేసవి ప్రారంభంలోనే నీటి ఎద్దడి తీవ్రంగా మారింది. బళ్లారి, విజయనగరం జిల్లాల్లో ఇప్పటికే పలు గ్రామాల్లో ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నారు. ప్రజలు గ్రామాల్లో నీటి సమస్యతో సతమతమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా నీటి ఎద్దడితో ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకులు, అధికారులు తమ సమస్యలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాలుకాలోని పరిధిలోని శివ లింగనహళ్లిలో బోర్లు ఎండిపోయి నీరు రాకపోవడంతో వారం రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు, పశువులు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. గ్రామాధికారులు గ్రామానికి తాగునీరు అందించేందుకు అయ్యనహళ్లి సమీపంలో నిర్మించిన బహుళ గ్రామాల తాగునీటి పథకం ద్వారా తుంగభద్ర నది నీటిని ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నారు. మున్ముందు మరెన్నో సమస్యలు తప్పవని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

వేతన బకాయిల కోసం కార్మికుల ఆందోళన

● సాథ్‌మైల్ క్రాస్ వద్ద రాస్తారోకో ● తీవ్ర ఇబ్బందులు పడిన ప్రయాణికులు

రాయచూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర ఎడమ కాలువ పరిధిలోని వివిధ విభాగాల్లో పని చేసే కాంట్రాక్ట్ కార్మికులు బకాయి వేతనం కోసం ఆందోళన బాట పట్టారు. మంగళవారం నగర సమీపంలోని సాథ్ మైల్ క్రాస్ వద్ద రాస్తారోకో చేపట్టడంతో ఎక్కడివాహనాలు అక్కడే ఆగిపోయి వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి, అవస్థలకు గురైయ్యారు. బాకీ వేతనం చెల్లించాలని దాదాపు 800 మందికిపైగా ఉద్యోగులు కుటుంబాల నిర్వహణ కష్టంగా మారిన నేపద్యంలో పలు సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సిరవార ఉప విభాగంలో పని చేసే ఈఈ లకు వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు చేశారు. కాగా ప్రధాన రోడ్డు పై తుంగభద్ర కార్మికులు ధర్నాకు దిగడంతో సింధనూరు-సిరవారవైపు నుంచి రాయచూరుకు వచ్చే వాహనాలు సాథ్‌మైల్ క్రాస్ ఆవలనే నిలిచిపోగా రాయచూరు నుంచి వెళ్లాల్సిన వాహనాలు నగర సమీపంలోని బైపాల్ వద్దే నిలిచిపోయాయి. దీంతో రాయచూరుకు వచ్చే ప్రయాణీకులు కొంతమంది నడుచుకుంటు బాటపట్టడం గమనార్హం. మరికొంత మంది అటుగా వస్తున్న ద్విచక్ర వాహనాలను ఆశ్రయించి నగరానికి చేరుకునే ప్రయత్నం చేశారు. కాగా ఆందోళన చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లిన పోలీసులు వారికి నచ్చజెప్పి సమ్మె విరమింపచేశారు.



సాథ్‌మైల్ క్రాస్ వద్ద రాస్తారోకో చేస్తున్న కార్మికులు

కైవారలో ఆరోగ్యశిబిరం విజయవంతం



శిబిరంలో వైద్య పరీక్షల నిర్వహణ

చింతామణి రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): తాలూకాలోని కైవార గ్రామంలో యోగినారేయణ మఠం, ఎంఎస్ రామయ్య ఆసుపత్రి బెంగళూరు సంయుక్తంగా యోగి నారేయణమఠంలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. సాధారణ బీపీ, షుగర్ వైద్య పరీక్షల తోపాటు కేన్సర్ స్క్రీనింగ్, చెవి, ముక్కు, చర్మ రోగ, దంత పరీక్షలు, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారు. అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది పాల్గొని సలహాసూచనలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మరింత చికిత్సలు అవసరమైనవారికి బెంగళూరు రామయ్య ఆసుపత్రిలో రాయితీధరలతో శస్త్ర చికిత్సలు నిర్వహించే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. కైవార చుట్టుపక్కల గ్రామా లకు చెందిన 2వేలమందికిపైగా శిబిరంలో పాల్గొని ప్రయోజనం పొందారు.

మాజీ మంత్రి జీటీ దేవెగౌడకు ఘనస్వాగతం



మాజీ మంత్రి జీటీ దేవేగౌడతో స్థానిక నాయకులు

శిడ్లఘట్ట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): తాలూకాలోని జంగమకోటె క్రాస్‌లో చాముండేశ్వరి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జీటీ దేవెగౌడను అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. శిడ్లఘట్ట నియోజక వర్గ బీజేపీ రూరల్ అధ్యక్షుడు సీకల్ ఆనంద్‌గౌడ నేతృత్వంలో గజ మాలతో స్వాగతించారు. బాణాసంచా కాల్చి సంబరం చేశారు. అనంతరం కారులో చింతామణి తాలూకాలోని బూరగమాకలహళ్ళి కార్యక్రమానికి జీటీ దేవేగౌడ బయల్దేరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు జంగమకోటె అంబరీశ్, తలదుమ్మనహళ్ళి మధు, తాదూరు రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో కర్ణాటక గవర్నర్



గవర్నర్ గెహ్లాట్‌ను సత్కరిస్తున్న ఆలయ అధికారులు


శ్రీశైలం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను మంగళవారం కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో కర్ణాటక గవర్నర్‌కు వేదపండితులు వేదాశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈవో స్వామివార్ల చిత్రపటాన్ని అందజేశారు.

ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్ల దర్శనార్థం కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ శ్రీశైలం పర్యటించనున్న సందర్భంగా మంగళవారం నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, శ్రీశైలం సీఐ ప్రసాదరావు ఉన్నారు.

పాదయాత్ర భక్తులపైకి దూసుకెళ్లిన వాహనం

● మహిళ దుర్మరణం

పెరంబూర్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులపై వాహనం దూసుకెళ్లిన ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. కృష్ణగిరి జిల్లా కరువనూరు గ్రామానికి చెందిన 90 మంది భక్తులు పాదయాత్రగా తిరుమలకు బయల్దేరారు. మంగళవారం ఉదయం ఈ బృందం తిరుపత్తూర్ జిల్లా ఆంబూరు సమీపం విన్నమంగళం ప్రాంతంలోని బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో నస్తుండగా వెనుకగా వచ్చిన సరుకు వాహనం భక్తులపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలుకాగా, వారిని వెంటనే ఆంబూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు ఫలించక పుష్ప అనే మహిళ మృతిచెందగా, లక్ష్మి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. భక్తురాలి మృతితో అందరిలోనూ ఆందోళన నెలకొంది. తీర్థయాత్ర విషాదంగా ముగిసిందని వాపోయారు. ఈ ఘటనలో తప్పించుకొనేందుకు యత్నించిన సరుకు వాహనం డ్రైవర్ సెంగోట్టయన్‌ను స్థానికులు పట్టుకుని ఆంబూరు గ్రామీణం పోలీసులకు అప్పగించారు.



తుంగభద్ర నీటి మట్టం :1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1595.07	1,581.64
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	0	0
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	6,191	844
నీటి నిల్వ (టీఎంసీలు)	15.79	5.32

వివాదాస్పద భూమి కొనుగోలుపై ఆరా

రాయచూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అధిక వడ్డీ ఆశచూపి ప్రజల వద్ద పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసి కంపెనీ ఎత్తివేసి పరారైన దర్వేష్ గ్రూప్‌నకు చెందిన భూమి అమ్మకం వ్యవహారం చర్చనీయంశమైంది. ప్రజలను మోసగించి కోట్ల నగదుతో ముఖం చాటేసిన నిందితుల్లో ప్రథమ ముద్దాయిగా ఉన్న మహ్మద్ శుజా అక్రమంగా సంపాదించిన డబ్బుతో నగరానికి ఆనుకుని ఉన్న పోత్గల్ శివారుల్లో 21 ఎకరాలు, సిరవార తాలూకా కల్లూరు శివారుల్లో మరో 54 ఎకరాల పొలాన్ని ఖరీదు చేశాడు. మహ్మద్ శుజా తాను కొనుగోలు చేసిన పొలాన్ని అమ్మేందుకు సిద్ధమైయ్యాడు. ఇటీవల కొంత మంది రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఆ భూమి ఖరీదు కోసం పత్రాలు సమర్పించి కొనుగోలుకు రంగం సిద్ధం చేస్తున్న విషయం పసిగట్టిన సీబీడీ అధికారులు దాని పై నిఘా ఉంచారు. కొనుగోలు చేసేవారెవ్వరు వారికి, నిందితులకున్న సంబంధాలు ఏమి అన్నదాని పై విచారణ జరపడంతో పాటు రిజిస్ట్రేషన్ కాకుండా ఇప్పటికే అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. దర్వేష్ కంపెనీ అవినీతి వ్యవహారం పై ఇప్పటికే సీబీడీ విచారణ కొనసాగుతున్న నేపధ్యంలో కంపెనీ యజమాని పేరున ఉన్న భూమి అమ్మకం వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. లక్షల రూపాయిలు డిపాజిట్‌లు చేసిన ఖాతాదారులు తమ సొమ్ము తిరిగి వస్తాయని ఎదురు చూస్తున్న తరుణంలో గుట్టుచప్పుడు కాకుండా భూమి అమ్మేందుకు చేస్తున్న ప్రయత్నంతో ఖాతాదారుల్లో ఆందోళన మొదలయ్యింది.

గుప్త నిధుల కోసం పురాతన ఆలయం ధ్వంసం



ధ్వంసమైన ఆలయం

కంప్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): హగరి బొమ్మనహళ్లి తాలుకా పరిధిలోని చిలగోడిలోని చారిత్రాత్మక కాళేశ్వరాలయం గర్భగుడితో కొందరు దుండగులు గుప్తనిధుల కోసం తవ్వకాలు చేయడం కలకలం రేపుతోంది. మంగళవారం తెల్లవారుజామున దుండగులు ఆలయాన్ని ధ్వంసం చేశారు. ఆలయంలో నిధి వుందన్న అనుమానంతో దొంగలు సోదాలు చేశారని, ఆలయ ప్రాంగణం పాడు చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది 11వ శతాబ్దపు ప్రసిద్ధ కళ్యాణ చాళుక్య పాలకుడు విక్రమాదిత్య సామంతుడైన నొలంబవాడికి చెందిన త్రిభువన మల్లపాండ్య దేవుని పాలనలో నిర్మించబడింది. ఇలా ఆలయాల్లో నిధులు కోసం తవ్వుతున్న దుండగుల్ని పోలీసు అధికారులు వెంటనే గుర్తించి శిక్ష విధించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నేడు గ్రామసభ

చేళూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): తాలూకాలోని చాకవేలు గ్రామ పంచాయతీ కేంద్రంలో బుధవారం ఉదయం 11 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే సుబ్బారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు హాజరువుతారని శేఖర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆంజనేయస్వామి దేవాలయం ముందు సభకు ఏర్పాట్లు చేస్తున్నామ తెలిపారు.

వినియోగదారులకు హక్కులపై అవగాహన తప్పనిసరి

● ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : వినియోగదారుల దినోత్సవంలో కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రా



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి సిటీ,మార్చి 25(ఆంధ్రజ్యోతి): వినియోగదారుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వినియోగదారుడు వారి హక్కుల గురించి తెలుసుకోవాలని జిల్లాకలెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లాయంత్రాంగం, జిల్లాపంచాయతీ, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ,న్యాయ మెట్రాలజీ శాఖ, జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆధునిక సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ దానికి అనుగుణంగా మార్పు గ్రహించాలన్నారు. వినియోగదారులు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేసే వస్తువుల నాణ్యత, పరిమాణంపై శ్రద్ధ వహించాలన్నారు. వినియోగదారులు విక్రేత నుంచి ఏదైనా మోసం లేదా సమస్యను ఎదుర్కొంటే వారు జిల్లా వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చన్నారు.

జిల్లా లీగల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి రాజేశ్ హొసమనె మాట్లాడుతూ.. వినియోగదారులు ప్రతి వస్తువును కొనుగోలు చేసేపటపుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో వ్యాపారులు వినియోగదారుల మధ్య మోసాలను నివారించడానికి కృత్రిమ మేధస్సును అభివృద్ధి చేస్తున్నామని ఇది సహాయకరంగా ఉంటుందన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ మానవరహిత యంత్రాలు కూడా పనులు చేయగల వాతావరణం ఏర్పడుతుంది, వీటిని తగినంతగా నిర్వహించాలి. లేకపోతే అది ప్రాణాంతకం కావచ్చన్నారు. న్యాయవాది ప్రకాశ్ మాట్లాడుతూ కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారులకు భద్రత హక్కు సమాచార హక్కు ఎంపిక చేసుకునే హక్కు కొనుగోలు హక్కుల గురించి తెలియజేయడం అవసరమని అన్నారు. వినియోగదారుల ఫిర్యాదులను ఖచ్చితమైన సమాచారంతో దాఖలు చేయడం ద్వారా వారు వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రంలో చట్టబద్ధంగా పరిష్కారం పొందవచ్చునని ఆయన అన్నారు. నేటి ప్రపంచంలో సాంకేతిక పరిణామాల కారణంగా ప్రపంచం కృత్రిమ మేధస్సుపై ఎక్కువగా ఆధారపడుతోందని, సరసమైన ధరల దుకాణాల్లో దీనిని ఉపయోగించడం వల్ల ఖచ్చితమైన తూకంతో పాటు సమయం ఆదా అవుతుందని సీనియర్ న్యాయవాది అంకలయ్య అన్నారు. ఈసందర్భంగా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఛైర్మన్ తిప్పేస్వామి, కమిషన్ మహిళా సభ్యురాలు మార్ల శశికళ, లీగల్ మెట్రాలజీ విభాగం అమృత చవాన్, ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ సకీనాతో పాటు అధికారులు, సిబ్బంది, సరసమైన ధరల దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వైద్యపరీక్షలు చేయించుకోవాలి: మేయర్



మొక్కకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ నందీశ్

బళ్లారి సిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే కనిపెడితే సులభంగా నయం చేసుకోవచ్చని, మహిళలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని నగర మేయర్ ముల్లంగి నందీశ్ అన్నారు. బయోసిఫర్ ల్యాబ్, బళ్లారి మున్సిపల్ కార్పోరేషన్, సంజీవిని హాస్పిటల్, నవ కర్ణాటక హాస్పిటల్, సిరి డయాగ్నస్టిక్ ల్యాబ్‌ల సహకారంతో మంగళవారం నగరంలోని బీడీఏఏ పుట్‌బాల్ ఫోరం హాల్లో మున్సిపల్ కార్పోరేషన్ మహిళా పౌర కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉచిత రిజిస్ట్రేషన్, అనుభవజ్ఞుడైన వైద్యుడు రిసోర్స్‌పర్సన్‌గా పాల్గొని గర్భాశయ క్యాన్సర్ , రొమ్ము క్యాన్సర్‌తో మరణిస్తున్న మహిళల కేసుల గురించి మాట్లాడారు. దీనికోసం 10నుంచి 45సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు తప్పనిసరిగా ప్రారంభ దశలోనే స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. నిర్ధారించబడితే రెండు మోతాదుల్లో నయం చేయవచ్చన్నారు. దేశంలో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ కేసులు అధికంగా కనిపిస్తున్నాయని, స్క్రీనింగ్ చికిత్స కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందన్నారు. ఈసందర్భంగా మహానగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ డి.సుకుమ్, సామాజిక ఆరోగ్య విద్యాకమిటీ ఛైర్మన్ పద్మరోజ, ఇన్‌ఛార్జ్ హెల్త్ ఆఫీసర్ డా.మునాఫ్ పటేల్, వైద్యులు డా. షామీర్, డా.గంగాధర్, కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది, మహిళా పౌరకార్మికులు, ఇతరులు పాల్గొన్నారు.

డీకే వ్యాఖ్యలపై బీజేపీ నిరసన



ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎం సతీశ్

బళ్లారి సిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ మార్పు గురించి ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని అంబేడ్కర్ సర్కిల్ నుంచి విధాన పరిషత్ సభ్యులు వై.ఎం.సతీశ్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి, గవియప్ప సర్కిల్లో ధర్నానిర్వహించారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ వర్గానికే కొమ్ముకాయడం సరికాదన్నారు. కాంట్రాక్ట్ పనుల్లో ఓ వర్గానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని, అవరసరమైతే రాజ్యాంగాన్ని మార్పుచేస్తామనడం డీకే శివకుమార్ అనడం సరికాదన్నారు. మార్పు చేయడానికి వీరెవన్నారు. రాజ్యాంగం గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ ఇప్పుడు ఏమి చేస్తున్నారని ఆక్రోశాన్ని వ్యక్తపరిచారు. ఈ మాటలను డికే.శివకుమార్ వెనక్కూ తీసుకోవాలని లేని పక్షంలో రాబోవు రోజుల్లో ఉగ్రపోరాటం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లాధ్యక్షుడు అనిల్‌నాయకుడు, కేఎస్ అశోక్, రైతుమోర్చా గురులింగనగౌడ,మహిళా యూనిట్ సభ్యులు సుగుణ, ఓబులేసు, బుడా మాజీ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్, మహిపాల్, బసలింగనగౌడ, నారాయణస్వామి, సోమనగౌడ, మల్లేశ్, విరూపాక్షి, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ పీడితులు ఆందోళన చెందవద్దు



ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ భరత్

కంప్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): క్షయరోగులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉంటూ ప్రభుత్వాస్పత్రిలో ఇచ్చే మందులు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ భరత్ తెలిపారు. మంగళవారం జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, బళ్లారి, జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, కంప్లిలోని తాలుకా ఆరోగ్య అధికారి కార్యాలయం సహకారంతో కంప్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రవీందర్ కనికేరి ఈరన్న నాయక్, ప్రకాష్‌గౌడ, నందీష్ కుమార్, డాక్టర్ విశ్వనాథ్ హారిక, శోభ, మహతేష్, పరిమళ దేవన్న, మంజునాథ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.94.19 లక్షలతో నగరసభ మిగులు బడ్జెట్

సిరుగుప్ప, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నగరసభ అధ్యక్షులు రేణుకమ్మ, వెంకటేష్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం మంగళవారం జరిగింది. కమిషనర్ గురు ప్రసాద్ బడ్జెట్ వివరాలను చదివి వినిపించారు. ఆదాయం, ఖర్చు పోగా ఈ యేడాది రూ.94.19 లక్షలు మిగులు చూపించారు. మౌలిక సదుపాయాలపై సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరసభ ఉపాధ్యక్షురాలు యశోద, ఏఈఈ గంగాధర గౌడ, ఇంజనీర్లు, నగరసభ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

ఘనంగా సేవాలాల్ జయంతి

బళ్లారి సిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా హూవినహడగలిలో బంజారా సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ 286వ జయంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అలంకరించిన గోధుమ మొక్కల మోసుకెళ్ళి తాలూకా నలుమూలల నుండి వచ్చిన లంబాడీ యువతులు, బాలికలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హూవినహడగలి స్టేడియంలో వివిధ స్వాముల సమక్షంలో సేవాలాల్ మహారాజ్‌కు భోగ్(హోమ) కార్యక్రమం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కృష్ణనాయక్ సేవాలాల్ మహారాజు చిత్రపటాన్ని ఊరేగింపును జెండా ఊపి ప్రారంభించారు. పువ్వులు, బెలూన్లు, రంగు కాగితాలతో అలంకరించబడిన గోధుమ మొలకలతో లంబాడీలు నృత్యం చేశారు. నందికోలు, డీజే సంగీతానికి అనుగుణంగా యువత నృత్యాలు చేయడం ఆకట్టుకుంది. వాల్మీకి గురుపీఠానికి చెందిన ప్రశ్నానందపురి స్వామీజీ, మడివాల మాచిదేవ స్వామీజీ, సింగసాగర్‌కు చెందిన సిద్దలింగస్వామీజీ, చిత్రదుర్గ బంజారా గురుపీఠానికి చెందిన సర్దార్ సేవాలాల్ స్వామీజీ, విజయపుర గోపాల్ మహరాజ, కొట్టూరు ప్రకాశ్ స్వామీజీలను అలంకరించిన రథంలో ఊరేగింపుగా తీసుకెళ్ళారు. హూవినహడగలి స్టేడియం నుంచి ప్రారంభమైన ఊరేగింపు ఏపీఎంసీ సర్కిల్, మదలగట్టి సర్కిల్, శాస్త్రీ సర్కిల్ మీదుగా తిరిగి స్టేడియానికి చేరుకుంది.

దురలవాట్లకు దూరంగా ఉండాలి

● వక్తల సూచన



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రహ్లాద్ చౌదరి

బళ్లారి సిటీ,మార్చి 25(ఆంధ్రజ్యోతి): యువతీయువకులు మద్యం, మాదకద్రవ్యాల భారిన పడకుండా మంచి ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని సరళాదేవి ఫస్ట్‌గ్రేడ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రహ్లాద్ చౌదరి అన్నారు. బెంగళూరులోని కర్ణాటక మద్యం నియంత్రణ బోర్డు, బళ్లారిలోని సమాచార, ప్రజాసంబంధాల శాఖ, శ్రీమతి సుష్మ సంయుక్తంగా నగరలోని సరళాదేవి ఫస్ట్‌గ్రేడ్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన మాదకద్రవ్యాలపై అవగా హన సెమినార్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇటీవలి కాలంలో విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడం ఆందోళన కరమన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, భవిష్యత్తును నిర్మించుకోవాలాన్నరు. మీ పరిసరాల్లో ఎవరైనా వ్యసనపరులను కనుగొంటే మీరు సంబంధిత ఆరోగ్య శాఖ విభాగానికి తెలియజేయాలని, ఇది వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి సహాయపడుతుందన్నారు. జిల్లా కుష్టువ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ వీరేంద్రకుమార్ మాట్లాడుతూ.. మద్యం, మాదకద్రవ్యాలపై ఆధారపడి వారు మానసికంగా శారీరకంగా బాధపడుతున్నారన్నారు. ఇది అతని జీవితాన్ని, కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టివేస్తుంది, అందువల్ల ఒక వ్యక్తి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మీరు మద్యం లేదా మాదకద్రవ్యాలకు బానిసలైతే రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ టెలీ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ కింద టెలీ మానస్ అనే ఉచిత హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిందని, అందులో ఉచిత కౌన్సిలింగ్ పొందవచ్చన్నారు. డీహెచ్ఓ రమేష్‌బాబు మాట్లాడుతూ.. యువత మొబైల్ ఫోన్‌కు బానిసలుగా మారరాదన్నారు. మంచి సందేశాలను మాత్రమే ఎంచుకోవాలి. చెడు అలవాట్లను అనుకరించవద్దని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలన్నారు. ఈసందర్భంగా యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నజీయా ఖాజీ, జిల్లా ఆరోగ్య విద్యా అధికారి దాసప్ప, సమాచార శాఖ గురురాజ్, సిబ్బంది సభ్యులు విజయ్‌కుమార్, హనుమేశ్, మల్లేశప్ప, హనుమంతప్ప, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో హావనూరు జయంతి



హావనూరు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వాల్మీకి సంఘ నాయకులు

బళ్లారిరూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నగరంలోని గాంధీనగర్ సమీపంలో ఉన్న అఖండ కర్ణాటక వాల్మీకి నాయకుల సంఘం కార్యాలయంలో మంగళవారం హావనూరు శత జయంతిని ఘనంగా నిర్వహించారు. కర్ణాటక వాల్మీకి రాజ్యాధ్యక్షుడు జోళదరాశి తిమ్మప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హావనూరు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలపై పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనార్దన్ నాయక్ జిల్లా అధ్యక్షుడు ముద్ద మల్లయ్య సంగనకల్ విజయ్‌కుమార్, ఎస్సై ప్రమోద్, డిష్ ఉమేష్, లక్ష్మీకాంత్‌రెడ్డి, శేఖర్, వీరాపురం, ప్రెస్ తిప్పేస్వామి, రవి సిందిగేరి, గోవిందప్ప నాయక్, సురేష్, రాజా, అనుమేష్, వెంకటేష్ హెగ్డే పాల్గొన్నారు.

హోసూరు జోన్



ఆలయంలో ఫ్రెంచ్ దేశస్తులు

చంద్రచూడేశ్వరుడిని దర్శించుకున్న విదేశీయులు

హోసూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రసిద్ధి చెందిన చంద్రచూడేశ్వర ఆలయాన్ని ఫ్రెంచ్ దేశస్తులు సందర్శించారు. ప్యారిస్‌కు చెందిన సెబాస్టియన్ హోసూరులో ఒక ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నారు. ఆయన స్నేహితులు సులియన్, లూయి, విజైంజోతో కలసి పని నిమిత్తం హోసూరులోని ప్రైవేట్ ఫ్యాక్టరీని సందర్శించారు. సోమవారం వారు చంద్రచూడేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఆలయం తరపున వారిని ఆత్మీయంగా సత్కరించారు. ఆలయ ప్రాశస్త్యాన్ని అడిగి తెలుసుకున్నారు.

708 కిలోల గుట్కా స్వాధీనం

హోసూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): కర్ణాటక నుంచి తమిళనాడుకు నిషేధిత గుట్కాను తరలిస్తున్న లగ్జరీ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జూజువాడి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలో సోమవారం రాత్రి బెంగళూరు నుంచి హోసూరు వైపు వెళ్తున్న లగ్జరీ కారును సిప్‌కాట్ పోలీసులు సోదా చేయగా 708 కిలోల గుట్కాను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యువకుడిని కరుణారామ్ (25)ను అరెస్టు చేశారు. గుట్కాల విలువ సుమారు 4లక్షలుగా ఉంటుందని పోలీసులు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న గుట్కా బస్తాలతో పోలీసులు



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్

బహుళార్థ సాధక భవనం ప్రారంభం

హోసూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): హోసూరు సమీపంలోని బహుళార్థసాధక భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాశ్ ప్రారంభించారు. తుమ్మనపల్లి పంచాయతీ సానమంగళం గ్రామంలో శాసనసభ్యుల ప్రాధికార అభివృద్ధి నిధి కింద రూ.6లక్షలతో నిర్మించారు. ప్రజా ప్రయోజనార్థం భవనం వాడనున్నారు. భవనం ప్రారంభంలో మునిసిపల్ డిప్యూటీ మేయర్ ఆనందయ్య, హోసూరు యూనియన్ కార్యదర్శి గజేంద్రమూర్తి, శూలగిరి ఉత్తన యూనియన్ కార్యదర్శి నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ బస్సులు నడపాలని డిమాండ్

హోసూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు - చెన్నై జాతీయ రహదారిపై సిటీ బస్సులు నడపాలని ప్రజలు కోరుతున్నారు. హోసూరు ముత్తుమారియమ్మన్ దేవాలయం, మూకొండపల్లి, సిప్‌కాట్, పాతాళస్కూల్, పేరండా స్కూల్, కుముదేశ్ స్కూల్, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో బస్‌షెల్టర్‌లు ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు. ప్రధానంగా ఎంఎం నగర్ ఎదురుగా, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, సీతారామయ్య మేడు ప్రాంతాల్లో ఓవర్‌బ్రిడ్జ్‌లు నిర్మించారు. కీలక ప్రాంతాల్లో ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్ షెల్టర్‌లు ఏర్పాటు చేయడంతోపాటు ప్రమాదాల నివారణకు సర్వీస్‌రోడ్డులో సిటీ బస్సులు నడపాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపక్కన వేచివున్న ప్రయాణీకులు

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి: డీఎస్పీ

సిరుగుప్ప, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఉగాది, రంజాన్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని డీఎస్పీ వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో జరిగిన శాంతి సభలో వెంకటేష్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు. సీఐ హనుమంతప్ప మాట్లాడుతూ వాగ్వివాదాలు, ఘర్షణలు జరిగే అవకాశం వుంటే ముందుగానే పోలీస్ స్టేషన్‌కు తెలపాలన్నారు. ఎస్ఐ పరశురామ్, క్రైమ్ ఎస్ఐ శ్రీనివాస, టెక్కలకోట సీఐ చందనగోపాల్, ఎస్ఐ తారాబాయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ

ఉత్తమ సేవలకు అవార్డులు



అవార్డు అందుకున్న వైద్య సిబ్బంది

సిరుగుప్ప, మార్చి 25(ఆంధ్రజ్యోతి): కంప్లి తాలుకా పరిధిలోని ప్రభుత్వాస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు, సిబ్బందికి జిల్లా ఆరోగ్య శాఖాధికారి రమేష్ బాబు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రయేటా ఆస్పత్రిలో డాక్టర్లు సిబ్బందిని గుర్తించి తమ సేవలను పరిగణలోకి తీసుకుని ఆరోగ్యశాఖ నుండి వారికి అభినందిస్తామన్నారు. కంప్లి తాలుకాతో అరుణ్ కుమార్ సిబ్బంది ఈరన్న ఎమ్మిగనూరు నందు ముత్యాలమ్మ ఆనంద్ ఈ నలుగురిని తాలుకా ఉత్తమ సేవలకు గుర్తింపును ఇచ్చారు.

మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహిద్దాం

సిరుగుప్ప, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మహనీయుల జయంతులను ఘనంగా ఆచరించాలని తహసీల్దార్ విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం సిరుగుప్ప పట్టణం తహసీల్దార్ కార్యాలయంలో దేవర దాసిమయ్య, మహావీర జయంతులను నిర్వహించడంపై సమావేశం జరిగింది. తహసీల్దార్ విశ్వనాథ్ మాట్లాడుతూ ఏప్రిల్ 2న దాసిమయ్య జయంతి, ఏప్రిల్ 10న మహావీర జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖాధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ విశ్వనాథ్